# శ్రీ సరస్వతీ పూజా విధానము

కూర్పు :

డా॥ కంభంపాటి పార్వతీకుమార్

ధనిష్ఠ పబ్లికేషన్స్

విశాఖపట్నం.

ఈ ప్రచురణ యొక్క కంటెంట్ సద్భావన చర్యగా మరియు వ్యక్తిగత ఉపయోగం కోసం మాత్రమే ఉచితంగా ఇవ్వబడుతుంది. దానిని అలానే ఉంచడం మన బాధ్యత.
విధంగానైనా లేదా ఏ ప్లాట్‌ఫారమ్‌లోనైనా వాణిజ్యీకరణ నిషేధించబడింది, అలాగే ప్రచురణకర్త యొక్క వ్రాతపూర్వక అనుమతి లేకుండా పంపిణీ, లేదా పూర్తిగా, లేదా కొంత భాగాన్ని ప్రచురించడం నిషేధించబడింది. అన్ని హక్కులూ గ్రంధకర్తవి, ప్రచురణకర్తవి.

ప్రథమ ముద్రణ : 2012 శ్రీ నందన - శ్రీరామ నవమి

ప్రతులు : 1,000

వెల : రూ॥ **15-00**

*ప్రాప్తిస్థానము :*
**ధనిష్ఠ పబ్లికేషన్స్,**
జగద్గురు మందిరము
(ది వరల్డ్ టీచర్ టెంపుల్)
'రాధామాధవమ్', 14-38-2,
ముప్పిడి కోలనీ,
విశాఖపట్నం - 530 002.

*ముద్రణ :*
ఎక్సెలియన్ ప్రింటింగ్ స్కూల్
విశాఖపట్నం - 530 016.
☏ 0891-2747320, 98480 75132.



శ్రీ వడలి నారాయణ మహదేవ శాస్త్రి - శ్రీమతి లక్ష్మీనరసమ్మ గార్ల

జ్ఞాపకార్థము వారి కుమారుడు, కోడలు

శ్రీ వడలి సూర్యప్రకాశరావు - శ్రీమతి అనసూయ

పుణ్యదంపతిచే సమర్పింపబడినది.

# ధనిష్ఠ

**"ధనిష్ఠ"** అనగా ధనపూరిత దివ్యవాయువు. ధనమనగ దివ్యసంపద. అది కేవలము డబ్బుకాదు. డబ్బుతో సంపదను కొలువలేము, కొనలేము. సంపద జీవన వైభవమునకు సంబంధించినది. మన శ్రుతులలో అగ్ని, వాయువు, ఇంద్రుడు, బృహస్పతి యిత్యాది దివ్య ప్రజ్ఞలను ధనమనిరి. ఆర్షవిజ్ఞానమే నిజమైన ధనము. అట్టి ధనమును కూర్పుచేసి వ్యాప్తి చేయుటకు 'ధనిష్ఠ' 1992లో జనించినది.

**"ధనిష్ఠ"** డా॥ కంభంపాటి పార్వతీకుమార్ గారి వాక్కును సి.డి., ఆడియో, వీడియో క్యాసెట్ల రూపములోను, పుస్తకముల రూపములోను భద్రపరచి సత్సాధకుల కందించునట్టి యజ్ఞార్థ కర్మను చేపట్టినది.

**"ధనిష్ఠ"** ఒక చక్కని గ్రంథాలయమును, ధ్యానమందిర మును, సద్గోష్ఠికై వలసిన ప్రశాంత వాతావరణమును - "జగద్గురు మందిరము"గ ఏర్పరచి, ఆసక్తి కలవారికి ధ్యానము, స్వాధ్యాయము నేర్పుచున్నది.

# ముందు మాట

ఆదిబ్రహ్మము లేక ఆదినారాయణుడు లేక పరము నుండి సృష్టికొరకేర్పడిన మొదటి సంకల్పమే సరస్వతి. ఆమె సంకల్పమే సృష్టికర్తయగు చతుర్ముఖ బ్రహ్మను నియమించి ఆయన నుండి ప్రవహించి అనేకానేక లోకపాలకులుగను లోకములుగను ఏర్పరుచును. సంకల్పముగ దిగిరానపుడు ఆమె పరదేవత. దిగివచ్చి నపుడు సృష్టికర్తకు పశ్యంతి. ఆమె సంకల్పము ననుసరించియే సమస్త సృష్టి ఏర్పడుట, నడచుట జరుగును. ఆమె చైతన్య మొక ప్రవాహము గనుక **'సరస్వతి'** యని, ప్రథమముగ ఉచ్చరింపబడినది కనుక **'వాక్కు'**యని ఋషులు కీర్తించిరి. పరా, పశ్యంతీ, మధ్యమ, వైఖరీ వాక్కులుగా అన్ని లోకముల యందు, అందరి జీవుల యందు ఆమెయే వ్యక్తమగుచున్నది. భౌతిక లోకమున వ్యక్తమగు వాక్కుగా తెలియబడుచున్నది. సూక్ష్మలోకము లందు దివ్యమై, అవ్యక్తమై మధ్యమ, పశ్యంతి, పరా వాక్కుగా అవ్యక్తముగ నిలచి యున్నది. **సృష్టి సమస్తము సరస్వతి ప్రణాళికయే!**

ఆమె యిట్లు సమస్త జగత్తును నియమించును. ఆమెను మహా సరస్వతి యందురు. మహా సరస్వతిగా ఆమె జగన్మాత. ఆమె తన సంకల్పము నుండి త్రిశక్తులుగా ఏర్పడును. అవి వరుసగా ఇచ్ఛ, జ్ఞాన, క్రియా శక్తులు. అట్లు ఆమెయే ముగురమ్మలలో సరస్వతి, లక్ష్మి, పార్వతి యగు చుండును. ఆమె నుండియే ఆదిత్యులు, రుద్రులు, వసువులు యిత్యాది దేవతలు, ప్రజాపతులు, మనువులు, మానస పుత్రులు, ఋషులు, నారదుడు ఏర్పడుదురు. వీరందరు ఆమె వైభవ మూర్తులు.

ముగురమ్మలలో ఇచ్ఛాశక్తిని సరస్వతిగా భావించి 'విద్యాదేవత'గా ప్రత్యేకముగా ఆరాధింతురు. సమస్త విద్యలకు సిద్ధి ఒకటియే. అది యేమన సకాలమున సిద్ధి నిచ్చు సంకల్పము కలుగుట. కాని పనులు, విఫలముచెందు పనులు తలపునకు రాకుండుట, జరుగునవి తలపునకు వచ్చుట విద్యల సిద్ధి, అట్టి సిద్ధుల తలపుల యందు ఆమె వర్తించుటచే ఆమె ప్రణాళిక ననుసరించి వారికా తలపులు కలుగును. ఇట్టి సిద్ధి సరస్వతి అనుగ్రహమే.

విద్యలు నేర్చువారికి ఆమె ప్రధాన పూజనీయ మూర్తిగా ఏర్పడి యుండుటకు కారణము విద్యాసిద్ధి నిచ్చు దేవతగా నుండుటయే!

విద్యలెన్ని నేర్చినను, ఆ విద్యలు తలపున నుండుట, వలసినపుడు జ్ఞప్తికి వచ్చుట మానవుల చేతిలో లేదు. అది సరస్వతి హస్తగతమై యున్నది.

శ్రద్ధగ సరస్వతి నారాధించి జీవితమున సిద్ధి పొందుట మన సంప్రదాయము. అట్టి సంప్రదాయమును అభిలషించు వారికొరకు యీ పూజావిధానము ముద్రింపబడినది. ఇందలి స్తోత్రములు ఋషి ప్రోక్తములు. పూజావిధానము శాస్త్రోక్తము.

ఈ ముద్రణకు తోడ్పడిన చిరంజీవులు కె. శివశంకర్, **వడలి సూర్యప్రకాశరావ్, అనసూయ దంపతి,** పి. కృష్ణమోహన్ మరియు ఎక్వేరియన్ ప్రింటింగ్ స్కూల్ కార్యవర్గము యథోచిత మగు అనుగ్రహమును పొందగలరు.

శ్రీ నందన నామ సంవత్సర చైత్ర శుద్ధ నవమి సీతారామ కల్యాణ పర్వదిన సందర్భములో ఈ పుస్తక మావిష్కరింపబడుట శ్రీరామానుగ్రహమే!

*శ్రీ నందన - శ్రీరామనవమి.*
తేది 31-03-2012

**- పార్వతీకుమార్**

# శ్రీ సరస్వతీ పూజా విధానము

**ఓ**మ్ దేవీంవాచ మజనయంత దేవాస్తాం విశ్వరూపాః పశవో వదంతి। సానో మంద్రేష మూర్జం దుహానా ధేనుర్వాగ స్మానుప సుష్టుతైతు ॥ అయం ముహూర్త స్సుముహూర్తోఽస్తు ॥

శ్లో॥ యశ్శివో నామరూపాభ్యాం యా దేవీ సర్వమంగళా ।
తయో స్సంస్మరణా త్పుంసాం సర్వతో జయమంగళమ్॥

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ । ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే ॥ తదేవ లగ్నం సుదినం తదేవ తారాబలం చంద్రబలం తదేవ । విద్యాబలం దైవబలం తదేవ లక్ష్మీపతే తేఽంఘ్రియుగం స్మరామి ॥ యత్ర యోగేశ్వరః కృష్ణో యత్రపార్థో ధనుర్ధరః । తత్ర శ్రీర్విజయో భూతి ర్ధ్రువా నీతి ర్మతిర్మమ ॥ స్మృతే సకల కళ్యాణ భాజనం యత్ర జాయతే । పురుషస్త మజం నిత్యం వ్రజామి శరణం హరిమ్ ॥ సర్వదా సర్వకార్యేషు నాస్తి తేషా మమంగళమ్। యేషాం హృదిస్థో భగవాన్మంగళాయ తనమ్ హరిః ॥ లాభస్తేషాం

జయస్తేషాం కుతస్తేషాం పరాభవః । యేషా మిందీవరశ్యామో హృదయస్థో జనార్దనః ॥

ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదాం। లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్ ॥ సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థసాధికే। శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోఽ స్తుతే॥

శ్రీ లక్ష్మీనారాయణాభ్యాం నమః । ఉమామహేశ్వరాభ్యాం నమః। వాణీ హిరణ్యగర్భాభ్యాం నమః । శచీపురందరాభ్యాం నమః । ఇంద్రాది అష్ట దిక్పాలక దేవతాభ్యో నమః। అరుంధతీ వసిష్ఠాభ్యాం నమః। సీతారామాభ్యాం నమః। మాతా పితృభ్యాం నమః । సర్వేభ్యో మహాజనేభ్యో నమః ॥

ఓం కేశవాయ స్వాహా । ఓం నారాయణాయ స్వాహా । ఓం మాధవాయ స్వాహా । *(ఈ మూడు మంత్రములకు తీర్థముతో ఆచమనము చేయవలెను)* ఓం గోవిందాయ నమః । విష్ణవే నమః । మధుసూదనాయ నమః । త్రివిక్రమాయ నమః । వామనాయ నమః । శ్రీధరాయ నమః । హృషీకేశాయ నమః । పద్మ నాభాయ నమః । దామోదరాయ నమః । సంకర్షణాయ నమః । వాసు

దేవాయ నమః । ప్రద్యుమ్నాయ నమః । అనిరుద్ధాయ నమః । పురుషోత్తమాయ నమః । అధోక్షజాయ నమః । నారసింహాయ నమః । అచ్యుతాయ నమః । జనార్దనాయ నమః । ఉపేంద్రాయ నమః । హరయే నమః । శ్రీ కృష్ణాయ నమః ॥

**(నీటిని పైకి, ప్రక్కలకు, వెనుకకు చల్లుచూ...)**

ఉత్తిష్ఠంతు భూత పిశాచాః । యేతే భూమి భారకాః । ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ॥

*(ప్రాణాయామము చేయుచూ)*

ఓం భూః, ఓం భువః, ఓగ్ం సువః, ఓం మహః, ఓం జనః, ఓం తపః, ఓగ్ం సత్యమ్. ఓం తత్సవితు ర్వరేణ్యం ॥ భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ॥ ఓ మాపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్ ॥

*(ఈ క్రింది సంకల్పము చెప్పవలెను)*

మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వరీ ప్రీత్యర్థం శుభే, శోభనే ముహూర్తే, శ్రీ మహావిష్ణో రాజ్ఞయా,

ప్రవర్తమానస్య, అద్యబ్రహ్మణః, ద్వితీయ పరార్థే, శ్వేత వరాహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరత ఖండే, మేరోర్దక్షిణ దిగ్భాగే, శ్రీశైలస్య ... ప్రదేశే ... మధ్యదేశే, శోభనగృహే, సమస్త దేవతా బ్రాహ్మణ హరిహర గురుచరణ సన్నిధౌ అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన, .... నామ సంవత్సరే, .... ఆయనే, .... ఋతౌ, .... మాసే, ..... పక్షే, ..... తిథౌ, ... వాసరే, శుభనక్షత్రే, శుభయోగే, శుభకరణే, ఏవంగుణ విశేషణ విశిష్టాయామ్, శుభతిథౌ, మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వరీ ప్రీత్యర్థం, శ్రీమాన్ .... శ్రీమతః .... గోత్రస్య, ..... నామధేయస్య, ధర్మపత్నీ సమేతస్య, మమ సకుటుంబస్య క్షేమ స్థైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభివృధ్యర్థం, ధర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిధ్యర్థం, లోక కల్యాణార్థం, శ్రీ మహా లక్ష్మీ షోడశోపచార పూజా సమయే, తదంగ కలశారాధనం కరిష్యే ॥

## కలశారాధన

(కలశములో గంధ, పుష్ప, అక్షతలు వేసి, కలశమును కుడిచేతితో మూసి)

కలశస్య ముఖే విష్ణుః, కంఠే రుద్ర స్సమాశ్రితః ।
మూలే తత్ర స్థితో బ్రహ్మ, మధ్యే మాతృగణాః స్మృతాః ॥
కుక్షౌతు సాగరా స్సర్వే సప్తద్వీపా వసుంధరా ।
ఋగ్వేదోఽథ యజుర్వేద స్సామవేదో హ్యథర్వణః ।
అంగైశ్చ సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితాః ॥

మంత్రము :

ఆపోవా ఇదగ్ం సర్వం విశ్వాభూతా న్యాపః, ప్రాణవా ఆపః, పశవ ఆపోఽన్న మాపోఽమృతమాపః, స్సమ్రాడాపో, విరాడాప, స్స్వరాడాప, శ్ఛందాగ్ం ష్యాపో, జ్యోతీగ్ం ష్యాపో, యజూగ్ష్యాప, స్సత్యమాపస్సర్వా దేవతా ఆపో, భూర్భువస్సువ రాప ఓమ్.

(ఈ క్రింది శ్లోకముల చదివి శుద్ధోదకమును దేవునిపై, తనపై, పూజా సామగ్రిపై చల్లవలెను.)

గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతీ ।
నర్మదే సింధు కావేరీ జలేఽస్మిన్ సన్నిధింకురు ।
కావేరీ తుంగభద్రా చ, కృష్ణవేణ్యా చ గౌతమీ ।
భాగీరథీతి విఖ్యాతాః పంచగంగాః ప్రకీర్తితాః ॥

ఆయాన్తు మమ దురితక్షయ కారకాః । శ్రీ మహాలక్ష్మీ పూజార్థం శుద్ధోదకేన దేవం, ఆత్మానం, పూజాద్రవ్యాణి సంప్రోక్ష్య ॥

## ప్రాణప్రతిష్ఠాపనము

ఓం ఆసునీతే పునరస్మాసు చక్షుః । పునః ప్రాణమిహనో దేహి భోగమ్। జ్యోక్పశ్యేమ సూర్యముచ్చరం । తమ్ అనుమతే మృడయానః స్వస్తి ॥ అమృతం వై ప్రాణా అమృతమాపః, ప్రాణా నేవ యథాస్థాన ముపహ్వాయతే । స్థిరోభవ, వరదోభవ, సుముఖో భవ, సుప్రసన్నోభవ, స్థిరాసనంకురు.

ప్రార్థన :

సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణీ ।
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతుమే సదా ॥
శారదా శారదాంబోజ వదనా వదనాంబుజే ।
సర్వదా సర్వదాస్మాకం సన్నిధిం కురు ॥

## షోడశోపచారములు

ధ్యానం :

యాకుందేందు తుషారహార ధవళా యాశుభ్రవస్త్రాన్వితా
యా వీణావర దండమండితకరా యా శ్వేతపద్మాసనా
యా బ్రహ్మాచ్యుత శంకర ప్రభృతి భిర్దేవైః సదా పూజితా
సా మాం పాతు సరస్వతీ భగవతీ నిశ్శేష జాడ్యాపహా ॥

**శ్రీ మహా సరస్వత్యై నమః । ధ్యాయామి.**

*(పుష్పములు లేక అక్షతలు తీసుకొని దేవివద్ద నుంచి నమస్కరింపవలెను)*

ఆవాహనం :

**హిరణ్యవర్ణాం హరిణీం సువర్ణ రజత స్రజాం । చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ ॥**

శ్లో॥ యావేదాంతార్థ తత్త్వైక స్వరూపా పరమార్థతః ।
నామ రూపాత్మనా వ్యక్తా సా మాంపాతు సరస్వతీ ॥

శ్రీ మహా సరస్వత్యై నమః - ఆవాహయామి.

**ఆసనం :**

**తాం మ ఆవహ జాతవేదో లక్ష్మీ మనపగామినీమ్ । యస్యాం హిరణ్యం విన్దేయం గామశ్వమ్ పురుషానహమ్ ॥**

శ్లో॥ అమూల్య రత్న సారంచ నిర్మితం విశ్వకర్మణా ।
ఆసనంచ ప్రసన్నంచ మహాదేవీ ప్రగృహ్యతామ్ ॥

శ్లో॥ యాశాంగో పాంగ వేదేషు చతుర్ష్వైవైవగీయతే ।
అద్వైతా బ్రహ్మణశ్శక్తిః సామాంపాతు సరస్వతీ ॥

శ్రీ మహా సరస్వత్యై నమః । - ఆసనం సమర్పయామి.

(పుష్పమును తీసుకొని దేవివద్ద నుంచవలెను.)

**పాద్యం :**

అశ్వపూర్వాం రథమధ్యాం హస్తినాద ప్రబోధినీమ్ । శ్రియం దేవీ ముపహ్వయే శ్రీర్మా దేవీర్జుషతామ్ ॥

శ్లో॥ సురాసుర మహామౌళి మాలా మాణిక్య కాంతిభిః ।
విరాజిత పదద్వంద్వే పాద్యం దేవీ దదామ్యహమ్ ॥

శ్లో॥ యా వర్ణ పద వాక్యార్థ స్వరూపేణైవ నర్తతే ।
అనాది నిధనానంతా సామాం సరస్వతీ ॥

శ్రీ మహా సరస్వత్యై నమః - పాదయోః పాద్యం సమర్పయామి.
(పుష్పముతో నీటిని జల్లవలెను.)

అర్ఘ్యం :

కాంసోస్మితాం హిరణ్యప్రాకారా మార్ద్రాం జ్వలంతీమ్ తృప్తాం తర్పయంతీమ్। పద్మే స్థితాం పద్మ వర్ణాం తామి హోపహ్వయే శ్రియమ్॥

శ్లో॥ అనర్ఘ సత్య సంపూర్ణే ప్రసన్నే నర్ఘ వాంఛితే ।
అర్ఘ్యం దాస్యామి దేవేశీ మహానర్ఘ వరప్రదే ॥

శ్లో॥ అధ్యాత్మ మధిదైవం చ దేవానాం సమ్యగీశ్వరీ ।
ప్రత్యగా స్తేవదంతీ యా సామాం పాతు సరస్వతీ ॥

శ్రీ మహా సరస్వత్యై నమః - హస్తయో రర్ఘ్యం సమర్పయామి.
(ఉదకమును చల్లవలెను.)

ఆచమనీయం :

చన్ద్రాం ప్రభాసాం యశసాజ్వలంతీం శ్రియం లోకే దేవజుష్టా ముదారాం। తాం పద్మినీం ఈం శరణ మహం ప్రపద్యే అలక్ష్మీ ర్మేనశ్య తాం త్వాం వృణే ॥

శ్లో॥ శుద్ధోదకం చ పాత్రస్థం గంధపుష్పాది మిశ్రితం ।
అర్ఘ్యం దాస్యామితే దేవి గృహాణ సురపూజితే ॥

శ్లో॥ అంతర్యా మ్యాత్మనా విశ్వం త్రైలోక్యం యాని యాచ్ఛతి।
రుద్రాదిత్యాది రపాస్థా యస్యా మావేశ్యతాం
పునః ధ్యాయంతి సర్వరూపైకా సా మాం పాతు సరస్వతీ

శ్రీ మహా సరస్వత్యై నమః - ముఖే ఆచమనీయం సమర్పయామి.
(పుష్పముతో నీటిని చల్లవలెను.)

పంచామృత స్నానము :

ఆదిత్యవర్ణే తపసోఽధి జాతో వనస్పతి స్తవ వృక్షోఽథ బిల్వః । తస్య ఫలాని తపసా నుదన్తు మాయాన్త రాయాశ్చ బాహ్యా అలక్ష్మీః ॥

క్షీరైర్దధ్నా సర్పిషామాక్షికేన । స్నేయై స్తోయై శ్శర్కరా మిశ్రితైశ్చ।
శ్రీదేవి పంచామృతైస్వం । స్నానం స్వానం దానుభూతేకురుష్వ ॥

యా ప్రత్యగ్ద్రుష్టిభి ర్జీవై ర్వ్యజ్యమానానుభయతే ।
వ్యాపినీ జ్ఞప్తిరూపైకా సా మాం పాతు సరస్వతీ ॥

శ్రీ మహా సరస్వత్యై నమః - పంచామృత స్నానం సమర్పయామి.

**శుద్ధోదక స్నానము :**

ఆపోహిష్ఠా మయోభువస్తాన ఊర్జే దధాతన। మహేరణాయ చక్షసే । యోవశ్శివ తమో రస స్తస్యభాజయ తేహనః। ఉశతీరివ మాతరః । తస్మా అరంగ మామవో యస్య క్షయాయ జిన్వథ । ఆపో జనయధాచనః॥

శ్లో॥ గంగాజలం మయానీతం మహాదేవ శిరస్థితం ।
శుద్ధోదకస్నానమిదం గృహాణ పరమేశ్వరీ ॥

శ్రీ మహా సరస్వత్యై నమః - శుద్ధోదక స్నానం సమర్పయామి.
శ్రీ మహా సరస్వత్యై నమః-సుగంధామలకీజలం సమర్పయామి.

వస్త్రము :

ఉపైతుమా న్దేవసఖః కీర్తిశ్చ మణినాసహ ।
ప్రాదుర్భూతోఽస్మి రాష్ట్రే స్మిన్కీర్తి మృద్ధిం దదాతుమే ।

శ్లో॥ పీతాంబరధరే దేవీ పీతాంబర ప్రియసతీ ।
పీతాంబరం ప్రయచ్ఛామి విద్యుద్గంగ జటాధరే ॥

శ్లో॥ నామ జాత్యాదిభి ర్భేదై రష్టధా యా వికల్పితా ।
నిర్వికల్పాత్మనా వ్యక్తా సా మాం పాతు సరస్వతీ ॥

శ్రీ మహా సరస్వత్యై నమః - వస్త్రయుగ్మం సమర్పయామి.

యజ్ఞోపవీతం :

క్షుత్పిపాసామలాం జ్యేష్ఠాం అలక్ష్మీర్నాశయామ్యహమ్।
అభూతి మసమృద్ధించ సర్వాన్నిర్ణుదమే గృహాత్ ॥

శ్లో॥ యజ్ఞోపవీతం పరమం పవిత్రం
ప్రజాపతే ర్యత్సహజం పురస్తాత్ ।
ఆయుష్యమగ్ర్యం ప్రతి ముంచ
శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః॥

శ్లో॥ వ్యక్తావ్యక్తగిర స్సర్వే వేదాద్యా (దేవాద్యా) వ్యాహరంతి యాం।
సర్వకామ దు ఘా ధేను సామాం పాతు సరస్వతీ ॥

శ్రీ మహా సరస్వత్యై నమః-నూతన యజ్ఞోపవీతం సమర్పయామి.

గంధము :

గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీం ।
ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామి హోపహ్వయే శ్రియం ॥

శ్లో॥ కర్పూరగంధ సమ్మిశ్రం కస్తూరీ కుంకుమాన్వితం ।
శ్రీ గంధంతే ప్రజాస్వామి కీర్తిమ్వృద్ధిం కురుష్వమే ॥

శ్లో॥ యాం విదిత్వాఖిలం బంధం నిర్మధ్యాఖిల వర్త్మనా ।
యోగీయాతి పరం స్థానం సా మాం పాతు సరస్వతీ॥

శ్రీ మహా సరస్వత్యై నమః - శ్రీ గంధం ధారయామి.

కుంకుమ :

శ్లో॥ కుంకుమం శోభనం దివ్యం సర్వదా మంగళం ప్రదా ।
మయానీతం మహాదేవి తుభ్యం దాస్యామి సుందరీ ॥

శ్రీ మహా సరస్వత్యై నమః - కుంకుమం సమర్పయామి.

పసుపు :

శ్లో॥ హరిద్రంచ మయానీతం దేవి కళ్యాణ దాయనీ ।
సౌభాగ్య వర్ధనం దివ్యం గృహాణ హరివల్లభే ॥

శ్రీ మహా సరస్వత్యై నమః - హరిద్రాచూర్ణం సమర్పయామి.

పుష్పం :

కర్దమేన ప్రజాభూతా మయి సంభవ కర్దమ । శ్రియం వాసయ మే కులే మాతరం పద్మమాలినీం ॥

శ్లో॥ నానా కుసుమ నిర్మాణం బ్రహ్మశోభా ప్రదం వరం ।
సర్వభూత ప్రియం శుద్ధం మాల్యం దేవీ ప్రగృహ్యతాం ॥

శ్లో॥ నామ రూపాత్మకం సర్వం యస్యా మావేశతాం పునః।
ధ్యాయంతి బ్రహ్మరూపైకా సా మాం పాతు సరస్వతీ ॥

శ్రీ మహా సరస్వత్యై నమః - పుష్పం సమర్పయామి.

ఆభరణం :

మనసః కామ మాకూతిం వాచస్సత్యమశీమహి । పశూనాగ్ం రూప మన్నస్య మయి శ్రీ శ్శ్రయతాం యశః ॥

శ్లో॥ రత్నస్వర్ణ వికారంచ దేహాలంకార వర్ధనం ।
శోభాదానం శ్రీ కరంచ భూషణం ప్రగృహ్యతామ్ ॥

శ్లో॥ మంజీరేచ స్వర్ణ కాంచీం కిరీటం తాటంకే
కేయూరహారోర్మికాశ్చ ।
శ్రీదేవి వాసా విభూషాం దత్వా
దివ్యం దర్పణం దర్శయామి ॥

**శ్రీ మహా సరస్వత్యై నమః - ఆభరణాన్ సమర్పయామి.**

## అథాంగపూజ

ఓం శ్రీం బ్రహ్మణ్యై నమః - పాదౌ పూజయామి
ఓం శ్రీం బ్రహ్మణ్యమూర్తయే నమః - గుల్ఫౌ పూజయామి
ఓం శ్రీం జగత్స్వరూపిణ్యై నమః - జంఘౌ పూజయామి
ఓం శ్రీం జగదాద్యాయై నమః - జానునీ పూజయామి
ఓం శ్రీం చారువిలాసిన్యై నమః - ఊరూం పూజయామి
ఓం శ్రీం కమలభూమయే నమః - కటిం పూజయామి
ఓం శ్రీం హంసాసనాయై నమః - జఘనంపూజయామి

ఓం శ్రీం మంత్రవిద్యాయై నమః - నాభిం పూజయామి
ఓం శ్రీం సావిత్ర్యై నమః - ఉదరం పూజయామి
ఓం శ్రీం చాముండాయై నమః - స్తనైపూజయామి
ఓం శ్రీం విశాలవక్షిణే నమః - వక్షస్థలం పూజయామి
ఓం శ్రీం కంబుకంఠాయై నమః - కంఠం పూజయామి
ఓం శ్రీం మహాభుజాయై నమః - స్కందౌ పూజయామి
ఓం శ్రీం ద్విభుజాయై నమః - బాహూన్ పూజయామి
ఓం శ్రీం పుస్తకధారిణ్యై నమః - హస్తౌ పూజయామి
ఓం శ్రీం శోత్రియబంధవే నమః - శ్రోత్రే పూజయామి
ఓం శ్రీం రూపసౌభాగ్యదాయిన్యై నమః- వక్త్రం పూజయామి
ఓం శ్రీం సువాసిన్యై నమః - నాసికాం పూజయామి
ఓం శ్రీం వరప్రదాయై నమః - ఓష్టౌ పూజయామి
ఓం శ్రీం మీనాక్షై నమః - నేత్రౌ పూజయామి
ఓం శ్రీం తిలకధారిణ్యై నమః - లలాటం పూజయామి
ఓం శ్రీం చంద్రమూర్తయే నమః - శిరః పూజయామి
ఓం శ్రీం మహా సరస్వత్యై నమః - సర్వాణ్యంగాని పూజయామి

# సరస్వత్యష్టోత్తర శతనామ స్తోత్రమ్

సరస్వతీ మహాభద్రా మహామాయా వరప్రదా ।
శ్రీప్రదా పద్మనిలయా పద్మాక్షీ పద్మవక్త్రకా ॥ 1

శివానుజా పుస్తకభృత్ జ్ఞానముద్రా రమా పరా ।
కామరూపా మహా విద్యా మహాపాతక నాశినీ ॥ 2

మహాశ్రయా మాలినీ చ మహా భోగా మహాభుజా ।
మహాభాగా మహోత్సాహా దివ్యాంగసుర వందితా ॥ 3

మహాకాళీ మహాపాశా మహాకారా మహాంకుశా ।
సీతాచ విమలా విశ్వా విద్యున్మాలా చవైష్ణవీ ॥ 4

చంద్రికా చంద్రవదనా చంద్రలేఖా విభూషితా
సావిత్రీ సురసా దేవీ దివ్యాలంకార భూషితా ॥ 5

వాగ్దేవీ వసుధాత్రీవా మహాభద్రా మహాబలా ।
భోగదా భారతీభామా గోవిందా గోమతీ శివా ॥ 6

జటిలా వింధ్యవాసా చ వింధ్యాచల విరాజితా ।
చండికా వైష్ణవీ బ్రాహ్మీ బ్రహ్మజ్ఞానైక సాధనా ॥ 7

సౌదామినీ సుధామూర్తి స్సుభద్రా సురపూజితా ।
సువాసినీ సునాసా చ వినిద్రా పద్మలోచనా ॥ 8

విద్యారూపా విశాలాక్షి బ్రహ్మజాయా మహాఫలా ।
త్రయీమూర్తిః త్రికాలజ్ఞా త్రిగుణా శాస్త్రరూపిణీ ॥ 9

శుంభాసుర ప్రమథినీ శుభదా చ స్వరాత్మికా ।
రక్తబీజ విహంత్రీచ చాముండా చాంబికా తథా ॥ 10

ముండకాయ ప్రహరణా ధూమ్రలోచన మర్దనా ।
సర్వదేవస్తుతా సౌమ్యా సురాసర నమస్కృతా ॥ 11

కాళరాత్రీ కలాధారా రూపసౌభాగ్య దాయినీ ।
వాగ్దేవీ చ వరారోహా వారాహీ వారిజాసనా ॥ 12

చిత్రాంబరా చిత్రగంధా చిత్రమాల్యవిభూషితా ।
కాంతా కామప్రదా వంద్యా విద్యాధర సుపూజితా ॥ 13

శ్వేతాననా నీలభుజా చతుర్వర్గ ఫలప్రదా ।
చితురాసన సామ్రాజ్యా రక్త మధ్యా నిరంజనా ॥ 14

హంసాసనా నీలజంఘా బ్రహ్మవిష్ణు శివాత్మికా ।
ఏవం సరస్వతీ దేవ్యా నామ్నామష్టోత్తరం శతమ్ ॥ 15

ఇతి సరస్వత్యష్టోత్తర శతనామ స్తోత్రం సంపూర్ణమ్ ।



## శ్రీ సరస్వతీ దశశ్లోకీ మహా మంత్రము

1. ఓం ప్రణోదేవీ సరస్వతీ
వాజేభిర్వాజినీవతి
ధీనా మవిత్ర్యవతు ॥

2. ఐం చత్వారి వాక్పరిమితా పదాని
తాని విదుర్బ్రాహ్మణాయే మనీషిణః ।
గుహాత్రీణి నిహితా నేంగయంతి
తురీయం వాచో మనుష్యా వదంతి ॥

3. హ్రీం ఆనోదివో బృహతః పర్వతాదా
సరస్వతీ యజతా గంతు యజ్ఞం ।
హవం దేవీ జు జుషాణా ఘృతాచీ
శగ్మాన్నో వాచముశతీ శృణోతు ॥

4. శ్రీం పావకాన స్సరస్వతీ
వాజేభిర్వాజినీవతి
యజ్ఞం వష్టు ధియావసుః ॥

5. బ్లూం చోదయిత్రీ సూనృతానాం
చేతంతీ సుమతీనాం
యజ్ఞందధే సరస్వతీ ॥

6. సం ఉతత్వః పశ్యన్నదదర్శ వాచం
ఉతత్వ శృణ్వన్న శృణోత్యేనామ్
ఉతోత్వస్మై తన్వా విసస్రే
జాయేవ పత్యుః ఉశతీ సువాసాః ॥

7. సౌః మహా అర్ణ స్సరస్వతీ
ప్రచేతయతి కేతునా
ధియోవిశ్వా విరాజతీ ॥

8. ఐం అంబితమే నదీతమే దేవితమే సరస్వతీ।
అప్రశస్తా ఇవ శ్మసి ప్రశస్తిమంబనస్కృధి ॥

9. క్లీం యద్వాగ్వదంత్య విచేతనాని
రాష్ట్రీ దేవానాం నిషసాద మంద్రా ।
చతస్ర ఊర్జం దుదుహే పయాంసి
క్వస్విదస్యాః పరమం జగామ ॥

10. సౌః దేవీం వాచమజనయంత దేవా
స్తాం విశ్వరూపాః పశవో వదంతి ।
సానో మంద్రేష మూర్జం
దుహానాధేను ర్వాగస్మానుపసుష్టుతైతు ॥

*ఓం, ఐం, హ్రీం, శ్రీం, బ్లూం, సం, సౌః, ఐం, క్లీం, సౌః.*

**ఓం ప్రణోదేవీ సరస్వతీ**
**వాజేభిర్వాజినీవతి**
**ధీనా మవిత్ర్యవతు ॥**

ఈ మంత్రములను అధ్యయనము చేసిన వెనుక ఈ దిగువ స్తోత్రము భక్తితో పఠింపవలెను.

చతుర్ముఖ ముఖాంభోజ వనహంస వధూర్మమ ।
మానసే రమతాం నిత్యం సర్వశుక్లా సరస్వతీ ॥ 1

నమస్తే శారదే దేవి కాశ్మీర పుర వాసిని ।
త్వా మహం ప్రార్థయే నిత్యం విద్యాదానంచ దేహిమే ॥ 2

అక్ష సూత్రాంకుశధరా పాశ పుస్తక ధారిణీ ।
ముక్తాహార సమాయుక్తా వాచి తిష్టతు మే సదా ॥ 3

కంబు కంఠీ! సూతామ్రోష్ఠీ! సర్వాభరణ భూషితా ।
మహా సరస్వతీ దేవీ! జిహ్వాగ్రే సన్నివేశ్యతాం ॥ 4

యా శ్రద్ధా ధారణా మేధా వాగ్దేవీ విధివల్లభా ।
భక్త జిహ్వాగ్ర సదనా శమాది గుణదాయినీ ॥ 5

నమామి యామినీనాథ రేఖాలంకృత కుంతలామ్ ।
భవానీం భవ సంతాప నిర్వాపణ సుధానదీమ్ ॥ 6

# శ్రీ సరస్వతీ స్తోత్రమ్

## (అగస్త్యముని ప్రోక్తమ్)

యా కుందేందు తుషార హార ధవళా యాశుభ్ర వస్త్రాన్వితా
యా వీణా వరదండ మండిత కరా యాశ్వేత పద్మాసనా
యా బ్రహ్మాచ్యుత శంకర ప్రభృతిభి ర్దేవై స్సదా పూజితా
సామాం పాతు సరస్వతీ భగవతీ నిశ్శేష జాడ్యాపహా ॥ 1

దోర్భి ర్యుక్తా చతుర్భిః స్ఫటిక మణి నిభై రక్షమాలా న్దధానా
హస్తే నై కేన పద్మం సిత మపి చ శుకం పుస్తకం చాపరేణ

భాసా కుందేందు శంఖస్పటిక మణి నిఖా భాసమా నాసమానా
సా మే వాగ్దేవతేయం నివసతు వదనే సర్వదా సుప్రసన్నా ॥ 2

సురాసుర సేవిత పాదపంకజా కరే విరాజ త్కమనీయ పుస్తకా।
విరించి పత్నీ కమలాసన స్థితా సరస్వతీ నృత్యుతు నాచిమే సదా ॥3

సరస్వతీ సరసిజ కేసర ప్రభా తపస్వినీ సిత కమలాసనీ ప్రియా।
ఘనస్తనీ కమల విలోల లోచనా మనస్వినీ భవతు వరప్రసాదినీ॥

సరస్వతి నమ స్తుభ్యం వరదే కామరూపిణీ ।
విద్యారంభం కరిష్యామి సిద్ధి ర్భవతు మే సదా ॥ 5

సరస్వతీ నమస్తుభ్యం సర్వదేవీ నమో నమః ।
శాంతరూపే శశిధరే సర్వయోగే నమో నమః ॥ 6

నిత్యానందే నిరాధారే నిష్కళాయై నమో నమః ।
విద్యాధరే విశాలాక్షీ శుద్ధజ్ఞానే నమో నమః ॥ 7

శుద్ధ స్పటిక రూపాయై సూక్ష్మరూపే నమో నమః ।
శబ్దబ్రహ్మి చతుర్హస్తే సర్వసిద్ధ్యై నమో నమః ॥ 8

ముక్తాలమకృత సర్వాంగ్యై మూలాధారే నమో నమః ।
మూలమంత్ర స్వరూపాయై మూలశక్త్యై నమో నమః ॥ 9

మనోన్మణి మహాయోగే వాగీశ్వరి నమో నమః ।
వాగ్దేవ్యై వరద హస్తాయై వరదాయై నమో నమః ॥ 10

వేదాయై వేదరూపాయై వేదాంతయై నమో నమః ।
గుణదోష వివర్జిన్యై గుణదీప్త్యై నమో నమః ॥ 11

సర్వజ్ఞానే సదానందే సర్వరూపే నమో నమః ।
సంపన్నాయై కుమార్యైచ సర్వజ్ఞే తే నమో నమః ॥ 12

యోగనార్య ఉమాదేవ్యై యోగానందే నమో నమః ।
దివ్యజ్ఞాన త్రినేత్రాయై దివ్యమూర్త్యై నమో నమః ॥ 13

అర్ధచంద్ర జటాధారి చంద్రబింబే నమో నమః ।
చంద్రాదిత్య జటాధారి చంద్రబింబే నమో నమః ॥ 14

అణురూపే మహారూపే విశ్వరూపే నమో నమః ।
అణిమా ద్యష్టసిద్ధాయై ఆనందాయై నమో నమః ॥ 15

జ్ఞాన విజ్ఞాన రూపాయై జ్ఞానమూర్తే నమో నమః ।
నానాశాస్త్ర స్వరూపాయై నానారూపే నమో నమః ॥ 16

పద్మదా పద్మవంశాచ పద్మరూపే నమో నమః ।
పరమేష్ఠ్యై పరామూర్త్యై నమస్తే పాపనాశినీ ॥ 17

మహాదేవ్యై మహాకాళ్యై మహాలక్ష్మ్యై నమో నమః ।
బ్రహ్మవిష్ణు శివాయై చ బ్రహ్మనార్యై నమో నమః ॥ 18

కమలాకర పుష్పాచ కామరూపే నమో నమః ।
కపాలి కర్మదీప్తాయై కర్మదాయై నమో నమః ॥ 19

సాయం ప్రాతః పఠే న్నిత్యం షాణ్మాసా త్సిద్ధి రుచ్యతే ।
ఘోర వ్యాఘ్ర భయం నాస్తి పఠతాం శృణ్వాతా మపి ॥ 20

ఇత్థం సరస్వతీ స్తోత్ర మగస్త్యముని వాచకమ్ ।
సర్వసిద్ధి కరం నృణాం సర్వపాప ప్రణాశనమ్ ॥ 21

**ధూపం :**

ఆపస్రజంతు స్నిగ్ధాని చిక్లీత వసమే గృహే । నిచదేవీం మాతరగ్ం శ్రియం వాసయ మే కులే ॥

శ్లో॥ వృక్ష నిర్యాశ రూపంచ గంధ ద్రవ్యాది సంయుతం ।
శ్రీకృష్ణకాంతే ధూపంచ పవిత్రం ప్రతిగృహ్యాతాం ॥

శ్లో॥ యస్యాదేవి సరస్వతీ ఉపబ్రూతే ధనేహితే
ఇంద్రంనవృత్రతూర్యే ॥

చతుర్ముఖ ముఖాంభోజ వనహంసవధూర్మమ ।
మానసే రమతాం నిత్యం సర్వశుక్లా సరస్వతీ ॥

శ్రీ మహా సరస్వత్యై నమః - ధూప మాఘ్రాపయామి ।
(*అగరువత్తులు వెలిగించవలెను*)

**దీపం :**

**ఆర్ద్రాం పుష్కరిణీం పుష్టిం పింగళాం పద్మమాలినీం ।
చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ ॥**

శ్లో॥ జగచ్చక్షు స్వరూపంచ ప్రాణరక్షణ కారణం ।
ప్రదీపం శుద్ధరూపంచ గృహ్యతాం పరమేశ్వరీ ॥

శ్లో॥ త్వందేవీ సరస్వత్యవా
వాజేషువాజినీ రదావూషేవనః సనిమ్ ॥

శ్లో॥ నమస్తే శారదే దేవికాశ్మీర పురవాసిని ।
త్వామహం ప్రార్థయేనిత్యం విద్యాదానంచ దేహియే॥

శ్రీ మహా సరస్వత్యై నమః - సాక్షాత్ దీపం దర్శయామి

ధూపదీపానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

(ఉదకమును విడిచిపెట్టవలెను)

నైవేద్యం :

ఆర్ద్రాం యః కరిణీం యష్టిం సువర్ణాం హేమమాలినీమ్।
సూర్యాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ ॥

ఓం భూర్భువస్సువః। ఓం తత్సవితుర్వరేణ్యం। భర్గో దేవస్య ధీమహి। ధియో యో నః ప్రచోదయాత్॥ సత్యన్త్వర్తేన పరిషించామి। అమృతమస్తు। అమృతోపస్తరణమసి॥

(సూర్యాస్తమయము తరువాత "ఋతంత్వర్తేన పరిషించామి" అని చెప్పవలెను.)

ఓం ప్రాణాయ స్వాహా। ఓం అపానాయ స్వాహా। ఓం వ్యానాయ స్వాహా। ఓం ఉదానాయ స్వాహా। ఓం సమానాయ స్వాహా। మధ్యే మధ్యే అమృత పానీయం సమర్పయామి। అమృతాపిధానమసి। ఉత్తరాపోశనం సమర్పయామి। హస్తౌ

ప్రక్షాళయామి । పాదౌ ప్రక్షాళయామి । శుద్ధాచమనీయం సమర్పయామి ।

శ్రీ మహా సరస్వత్యై నమః - నైవేద్యం సమర్పయామి.

**తాంబూలం :**

**తాం మ ఆవహ జాతవేదో లక్ష్మీ మనపగామినీమ్ । యస్యాం హిరణ్యం ప్రభూతం గావో దాస్యోఽశ్వాన్ విన్దేయం పురుషానహమ్॥**

శ్లో॥ తాంబూలంచ వరం రమ్యం కర్పూరాది సువాసితమ్ ।
జిహ్వాజాడ్యచ్ఛేద కరం తాంబూలం దేవి గృహ్యతామ్ ॥

శ్లో॥ యస్యా అనంతో అహ్నతస్తు ఏషశ్చరిష్ణురర్ణవః।
అమశ్చరతిరోరువత్ ॥

శ్లో॥ కంబుకంఠీ! సుతామ్రోష్ఠీ! సర్వాభరణ భూషితా ।
మహాసరస్వతీదేవీ! జిహ్వాగ్రే సన్ని వేశ్యతాం ॥

శ్రీ మహా సరస్వత్యై నమః - తాంబూలం సమర్పయామి.

నీరాజనం :

యశ్శుచిః ప్రయతో భూత్వాజుహుయదాద్య మన్వహమ్।
శ్రియః పంచదశర్చంచ శ్రీకామస్సతతం జపేత్ ।

శ్లో॥ శ్రియేజాత శ్రియ ఆనిర్యాయ శ్రియం వయో
జనితృభ్యో దదాతు।

శ్రియం వసానాఽమృతత్వ మాయన్ భవంతి
సద్య స్సమిధా మితద్యూన్॥

శ్లో॥ హిరణ్యపాత్రం మధోః పూర్ణందదాతి మధవ్యోసానీతి - ఏకథా బ్రహ్మణం ఉపహోరతి ఏకధైవ్య యజమాన ఆయుస్తే జోదదాతి - ఆర్ద్రం జ్వలతి జ్యోతిరహ మస్మిజ్యోతిర్జ్వలతి బ్రహ్మహమస్మి - యోపమస్మి బ్రహ్మహమస్మి - అహోమస్మి బ్రహ్మహిమస్మి - అహ మేవాహం మాంజుహోమి స్వాహాః ॥

శ్రియయేవైనం త్రచ్ఛియ మాదధాతి సంతత మృచాం

వషట్కృతం సంధత్తం సంధీయతే ప్రజయా పశుభిర్య ఏవం వేద । ఓం సంతత శ్రీరస్తు । సమస్త సన్మంగళాని భవంతు ॥

శ్రీ మహా సరస్వత్యై నమః - కర్పూర మంగళ నీరాజనం సమర్పయామి.

నీరాజనానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

## మంత్రపుష్పము

ఆనందః కర్దమశ్చైవ చిక్లీత ఇతి విశ్రుతాః ।
ఋషయస్తేత్రయః పుత్రా స్వయం శ్రీదేవి దేవతా ॥ 1

పద్మాసనే పద్మ ఊరు పద్మాక్షి పద్మసంభవే ।
త్వమ్మాం భజస్వ పద్మాక్షి యేన సౌఖ్యం లభామ్యహమ్ ॥ 2

అశ్వదాయిచ గోదాయి ధనదాయి మహాధనే ।
ధనంమే జుషతాం దేవీం సర్వ కామార్థసిద్ధయే ॥ 3

పుత్ర పౌత్రం ధనం ధాన్యం హస్త్యశ్వాజావిగోరథం ।
ప్రజానాం భవసి మాతా ఆయుష్మంతం కరోతుమామ్ ॥ 4

చంద్రాభాం లక్ష్మీమీశానాం సూర్యాభాం శ్రియమీశ్వరీమ్ ।
చంద్ర సూర్యాగ్ని సర్వాభాం శ్రీ మహాలక్ష్మీ ముపాస్మహే ॥ 5

ధనమగ్నిర్ధనం వాయుర్ధనం సూర్యోధనం వసుః ।
ధనమింద్రో బృహస్పతి ర్వరుణం ధనమశ్నుతే ॥ 6

వైనతేయ సోమం పిబసోమం పిబతు వృత్రహా ।
సోమంధనస్య సోమినో మహ్యం దదాతు సోమిని ॥ 7

నక్రోధో నచమాత్సర్యం నలోభో నాఽశుభామతిః ।
భవంతికృత పుణ్యానాం భక్తానాం శ్రీసూక్తంజపేత్సదా ॥ 8

వర్షంతు తేవిభావరి దివో అభ్రస్య విద్యుతః ।
రోహంతు సర్వ బీజాన్యవ బ్రహ్మ ద్విషోజహి ॥ 9

పద్మప్రియే పద్మిని పద్మహస్తే పద్మాలయే పద్మదళాయతాక్షి।
విశ్వప్రియే విష్ణుమనోనుకూలే త్వత్పాదపద్మం మయి సన్నిధత్స్వ॥ 10

యాసా పద్మాసనస్థా విపులకటితటీ పద్మపత్రాయతాక్షీ ।
గంభీరావర్త నాభిస్తనభరణమితా శుభ్ర వస్త్రోత్తరీయా ॥ 11

లక్ష్మీర్దివ్యై ర్గజేంద్రైర్మణిగణఖచితై స్స్నాపితాహేమకుంభైః ।
న్నిత్యంసాపద్మహస్తా మమ వసతుగృహే సర్వమాంగళ్యయుక్తా ॥ 12

లక్ష్మీం క్షీరసముద్రరాజతనయాం శ్రీరంగధామేశ్వరీమ్
దాసీభూత సమస్త దేవవనితాం లోకైక దీపాంకురాం ।
శ్రీమన్మంద కటాక్షలబ్ధ విభవద్బ్రహ్మేంద్ర గంగాధరామ్ ।
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుందప్రియామ్ ॥ 13

శుద్ధలక్ష్మీ ర్మోక్షలక్ష్మీ ర్జయలక్ష్మీ స్సరస్వతీ ।
శ్రీర్లక్ష్మీ ర్వరలక్ష్మీశ్చ ప్రసన్నామమ సర్వదా ॥ 14

వరాంకుశౌ పాశమభీతి ముద్రాం కరైర్వహంతీం కమలాసనస్థామ్।
బాలార్కకోటి ప్రతిభాం త్రినేత్రాం భజేహమంబాం జగదీశ్వరీంతామ్॥ 15

సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే ।
శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తుతే ॥ 16

సకల విద్యైచ విద్మహే । బ్రహ్మ పత్న్యైచ ధీమహి ।
తన్నోవాణీః ప్రచోదయాత్ ॥ 17

కాత్యాయనాయ విద్మహే । కన్యకుమారి ధీమహి ।
తన్నో దుర్గిః ప్రచోదయాత్ ॥ 18

శ్రీ మహా సరస్వత్యై నమః - సువర్ణదివ్య మంత్రపుష్పాన్ సమర్పయామి.

## క్షమాప్రార్థన

త్రాహిమాంకృపయా దేవీ శరణాగత వత్సల । అన్యధా శరణం నాస్తి త్వమేవ శరణం మమ । తస్మాత్కారుణ్యాభావేన రక్ష రక్ష పరమేశ్వరి ॥

శ్రీ మహా సరస్వత్యై నమః-ఆత్మ ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి॥

(ప్రదక్షిణ చేయవలెను)

ఛత్రచామర గీత నృత్య ఆందోళికా అశ్వారోహణ । గజారోహణ సమస్త రాజోపచార దేవోపచారాన్ మనసా సమర్పయామి ॥ మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం పరమేశ్వరి । యత్పూజితం మయాదేవి పరిపూర్ణం తదస్తుతే ॥ (అక్షతలు, నీళ్ళు తీసుకొని) అనయా ధ్యానావాహనాది షోడశోపచార పూజయా భగవతీ సర్వాత్మికా శ్రీ సరస్వతీ

పరదేవతా సుప్రీతో సుప్రసన్నో వరదో భవతు ॥ (అక్షతలు, నీళ్ళు విడువవలయును.)

శ్రీ మహా సరస్వతీ దేవతా ప్రసాదం శిరసాగృహ్ణామి ॥

శ్రీ మహా సరస్వతీ దేవతా ప్రసాద సిద్ధిరస్తు॥

*ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ॥*

# అనుబంధము - ఇతర ముఖ్య స్తోత్రములు

# సరస్వతీ సూక్తము

ఇయ మదదాత్ రభస మృణచ్యుతమ్
దివో దాసం వధ్ర్యశ్వాయ దాశుషే ।
యా శశ్వంత మా చఖాదావసం పణిమ్
తాతే దాత్రాణి తవిషా సరస్వతి ॥ 1

ఇయం శుష్మేభి ర్బిసఖా ఇవారుజత్
సాను గిరీణాం తవిషేభిరూర్మిభిః ।
పారవత ఘ్నీ మవసే సువృక్తిభిః
సరస్వతీ మావివాసేమ ధీతిభిః ॥ 2

సరస్వతి దేవనిదో నిబర్హయ
ప్రజాం విశ్వస్య వృసయస్య మాయినః ।
ఉతక్షితిభ్యోఽ వనీర విందో
విష మే భ్యో ఆస్రవో వాజినీవతి ॥ 3

ప్రణోదేవీ సరస్వతీ
వాజేభి ర్వాజినీ వతీ
ధీనా మవిత్ర్యవతు ॥ 4

యస్త్వాదేవి సరస్వతి
ఉపబ్రూతే ధనే హితే
ఇంద్రం న వృత్ర తూర్యే ॥ 5

త్వం దేవి సరస్వత్యవా
వాజే షు వాజిని
రదా పూషేవ నః సనిమ్ ॥ 6

ఉతస్యానః సరస్వతీ ఘోరా హిరణ్య వర్తనిః ।
వృత్రఘ్నీ వష్టి సుష్టుతిమ్ ॥ 7

యస్యా అనంతో అహ్వృతస్తు
ఏష శ్చరిష్ణు రర్ణవః ।
అమశ్చరతి రోరువత్ ॥ 8

సానో విశ్వా అతిద్విషః
స్వ స్వారన్యా ఋతావరీ
అతన్న హేవ సూర్యః ॥ 9

ఉత నః ప్రియా ప్రియాసు
సప్త స్వసాసు జుష్టా
సరస్వతీ స్తోభ్యాభూత్ ॥ 10

ఆ పప్రుషీ పార్థివాని
ఉరు రజో అంతరిక్షమ్
సరస్వతీ నిదస్పాతు ॥ 11

త్రిషధస్థా సప్త ధాతుః
పంచ జాతా వర్ధయంతీ
వాజే వాజే హవ్యాభూత్ ॥ 12

దేవీం వాచ మజనయంత దేవాః తాం
విశ్వరూపాః పశవో వదంతి ।
సానో మంద్రేష మూర్జం దుహానా ధేనుః
వాగస్మానుప సుష్టు తైతు ॥ 13

చత్వారి వాక్పరిమితా పదాని
తాని విదుర్బ్రాహ్మణా యే మనీషిణః ।
గుహా త్రీణి నిహితా నేంగయంతి
తురీయం వాచో మనుష్యా వదంతి ॥ 14

ఉతత్వః పశ్యన్ న దదర్శ వాచమ్
ఉతత్వః శృణ్వన్ న శృణోతి ఏనామ్ ।

ఉతోత్వస్మై తన్వం విసస్రే
జాయేవ పత్యుః ఉశతీ సువాసాః ॥ 15

అంబితమే నదీతమే దేవితమే సరస్వతి ।
అప్రశస్తా ఇవ శ్మసి ప్రశస్తిమ్ అంబనస్కృధి॥ 16

పావకా నః సరస్వతీ
వాజేభిర్వాజినీవతీ
యజ్ఞం వష్టు ధియావసుః ॥ 17

ఆనో దివో బృహతః పర్వతా దా
సరస్వతీ యజతాగంతు యజ్ఞమ్ ।
హవం దేవీ జుజుషాణా ఘృతాచీ
శగ్మాంనో వాచముశతీ శృణోతు ॥ 18

## సరస్వతీ ఉపనిషత్

ధ్యానము :

నీహార హార ఘనసార సుధాకరాభాం
కళ్యాణదాం కనక చంపక దామ భూషామ్ ।

ఉత్తుంగ పీన కుచకుంభ మనోహరాంగీం
వాణీం నమామి మనసా వచసా విభూత్యై ॥ 1

యా వేదాంతార్థ తత్త్వైక స్వరూపా పరమార్థతః ।
నామ రూపాత్మనా వ్యక్తా సా మాంపాతు సరస్వతీ ॥ 2

యా సాంగోపాంగ వేదేషు చతుర్ష్వేవైవ గీయతే ।
అద్వైతా బ్రహ్మణశ్శక్తిః సా మాం పాతు సరస్వతీ ॥ 3

యా వర్ణ పద వాక్యార్థ స్వరూపేణ ప్రవర్తతే ।
అనాది నిధనా నంతా సా మాం పాతు సరస్వతీ ॥ 4

ఆధ్యాత్మ మధి దైవంచ దేవానాం సమ్యగీశ్వరీ ।
ప్రత్యగాస్తే వదంతీ యా సా మాం పాతు సరస్వతీ ॥ 5

అంతర్యామ్యాత్మనా విశ్వం త్రైలోక్యం యా నియచ్ఛతి
రుద్రాదిత్యాది రూపస్థా యస్యా మావేశ్య తాం పునః
ధ్యాయంతి సర్వరూపైకా సా మాం పాతు సరస్వతీ ॥ 6

యాప్రత్యగ్దృష్టిభిర్జీవై ర్వ్యజ్యమానానుభూయతే ।
వ్యాపినీ జ్ఞప్తి రూపైకా సా మాం పాతు సరస్వతీ ॥ 7

నామజాత్యాదిభిర్భేదైః అష్టధా యా వికల్పితా ।
నిర్వికల్పాత్మనా వ్యక్తా సా మాం పాతు సరస్వతీ ॥ 8

వ్యక్తావ్యక్త గిరస్సర్వే వేదాద్యా వ్యాహరంతి యాం ।
సర్వ కామదుఘా ధేనుః సా మాం పాతు సరస్వతీ ॥ 9

యాం విదిత్వాఖిలం బంధం నిర్మథ్యాఖిల వర్త్మనా ।
యోగీయాతి పరంస్థానం సా మాం పాతు సరస్వతీ ॥ 10

నామ రూపాత్మకం యస్యా మావేశ్యతాం పునః ।
ధ్యాయంతి బ్రహ్మరూపై కా సా మాం పాతు సరస్వతీ ॥ 11

# శ్రీ సరస్వతీ కవచమ్

ఓం శ్రీం హ్రీం సరస్వత్యై స్వాహా శిరోమేపాతు సరస్వతః
శ్రీం వాగ్దేవతాయై స్వాహా ఫాలం మే సర్వదా ఽవతు
ఓం హ్రీం సరస్వత్యై స్వాహేతిశ్రోత్రే పాతు నిరన్తరమ్
ఓం శ్రీం హ్రీం భగవత్యై సరస్వత్యై స్వాహా నేత్ర యుగ్మం సదాఽవతు

ఐం హ్రీం వాగ్వాదిన్యై స్వాహా నాసాంమే సర్వదాఽవతు
ఓం హ్రీం విద్యాధిష్ఠాతృ దేవ్యై స్వాహా ఓష్ఠం సదాఽవతు
ఐం ఇత్యేకాక్షరో మంత్రో మమ కంఠం సదాఽవతు
ఓం శ్రీం హ్రీం పాతుమే గ్రీవాం స్కంధౌమే శ్రీం సధాఽవతు
ఓం హ్రీం విద్యాధిషాంతృ దేవ్యై స్వాహా వక్షః సదాఽవతు
ఓం హ్రీం హేతి మమ హస్తౌ సదాఽవతు
ఓం వాగధిష్ఠాతృ దేవ్యై స్వాహా సర్వం సదాఽవతు
ఓం సర్వకంఠ వాసిన్యై స్వాహా  ప్రాచ్యాం సదాఽవతు
ఓం సర్వజిహ్వాగ్రవాసిన్యై స్వాహాగ్ని రుదిశిరక్షతు
ఐం హ్రీం శ్రీం త్ర్యక్షరో మంత్రో నైరృత్యాం సర్వదాఽవతు
ఓం ఐం జిహ్వాగ్ర వాసిన్యై స్వాహా మాం వారుణేవతు
ఓం సర్వాంబికాయై స్వాహా వాయవ్యే మాం సదాఽవతు
ఓం ఐం శ్రీం క్లీం గద్యవాసిన్యై స్వాహా మాముత్తరేవతు
ఐం సర్వశాస్త్ర వాసిన్యై స్వాహేశాన్యాం సదాఽవతు
ఓం హ్రీం సర్వపూజితాయై స్వాహా చోర్ధ్వం సదాఽవతు
హ్రీం పుస్తక వాసిన్యై స్వాహాధోమాం సదాఽవతు
ఓం గ్రంథబీజ స్వరూపాయై స్వాహా ఆమం సర్వదాఽవతు

# శ్రీ సరస్వతీ ద్వాదశనామ స్తోత్రమ్

సరస్వతీ త్వియం దృష్ట్వా వీణాపుస్తక ధారిణీ ।
హంసవాహన సమాయుక్తా విద్యాదానకరీ మమ ॥ 1

ప్రథమం భారతీనామం ద్వితీయం చ సరస్వతీ ।
తృతీయం శారాదాదేవీ చతుర్థం హంసవాహనా ॥ 2

పంచమం జగతీ ఖ్యాతం షష్టం వాగీశ్వరీ తథా ।
కౌమారీ సప్తమం ప్రోక్త మష్టమం బ్రహ్మచారిణీ ॥ 3

నవమం బుద్ధిదాత్రీ చ దశమం వరదాయినీ ।
ఏకాదశం క్షుద్రఘంటా ద్వాదశం భువనేశ్వరీ ॥ 4

బ్రాహ్మీ ద్వాదశ నామాని త్రిసంధ్యం యఃపఠేన్నరః ।
సర్వసిద్దికరీ తస్య ప్రసన్నా పరమేశ్వరీ ।
సా మే వసతు జిహ్వాగ్రే బ్రహ్మరూపా సరస్వతీ ॥ 5

శ్రీ సరస్వతీ ద్వాదశనామ స్తోత్రం సమాప్తమ్ ।

# శ్యామలా దండకము

**(కాళిదాస కృతము)**

శ్లో॥ మాణిక్యవీణా ముపలాలయంతీం
మదాలసాం మంజుల వాగ్విలాసాం ।
మహేంద్రనీలద్యుతి కోమలాంగీం
మాతంగకన్యాం మనసా స్మరామి ॥

చతుర్భుజే చంద్రకళావతంసే
కుచోన్నతే కుంకుమరాగశోణే ।
పుండ్రేక్షు పాశాంకుశ పుష్పబాణ
హస్తే నమస్తే జగదేక మాతః ॥

మాతా మరకతశ్యామా మాతంగీ మధుశాలినీ ।
కుర్యాత్కటాక్షం కళ్యాణీ కదంబవనవాసినీ ।
జయ మాతంగతనయే జయ నీలోత్పలద్యుతే ।
జయ సంగీతరసికే! జయ లీలాశుకప్రియే ॥

జయజనని ! సుధాసముద్రాంతర్ హృద్యన్మణిద్వీప సంరూఢ బిల్వాటవీమధ్య కల్పద్రుమాకల్ప కాదంబకాంతార

వాస ప్రియే ! కృత్తివాసః ప్రియే ! సర్వలోక ప్రియే ! సాదరారబ్ధ సంగీత సంభావనా సంభ్రమాలోల నీపస్రగాబద్ధచూళీ సనాథత్రికే సానుమత్పుత్రికే, శేఖరీభూత శీతంశురేఖా మయూఖావళీ నద్ధసుస్నిగ్ధ నీలాలక శ్రేణి శృంగారితే, లోకసంభావితే, కామలీలా ధనుస్సన్నిభ భ్రూలతాపుష్ప సందేహకృచ్చారు గోరోచనాపంక కేళీలలామాభిరామే సురామే రమే, ప్రోల్లసద్వాళికా మౌక్తికశ్రేణికా చంద్రికా మణ్ణలోద్భాసిలావణ్య గండస్థల న్యస్త కస్తూరికాపత్ర రేఖాసముద్భూత సౌరభ్య సంభ్రాంతభృంగాంగ నాగీత సాంద్రీ భవన్మంత్ర తంత్రీస్వరే సుస్వరే భాస్వరే, వల్లకీవాదన ప్రక్రియా లోల తాళీదళాబద్ధ తాటంకభూషా విశేషాన్వితే సిద్ధ సమ్మానితే, దివ్య హాలామదోద్వేల హేలాల సచ్చక్షురాన్దోళన శ్రీసమాక్షిప్త కర్ణైక నీలోత్పలే పూరితాశేష లోకాభివాంఛాఫలే శ్రీఫలే, స్వేద బిందూల్ల సత్ఫుల్లలావణ్యనిష్యంద సన్దోహ సందేహ కృన్నాసికా మౌక్తికే, సర్వ మంత్రాత్మికే, కాళికే, కుంద మందస్మితోదార వక్త్రస్ఫుర త్పూగ కర్పూర తాంబూలఖండోత్కరే, జ్ఞాన ముద్రా కరే, శ్రీకరే, కుంద పుష్పద్యుతిస్నిగ్ధ దన్తావళీ నిర్మలాలోల కల్లోల సమ్మేళన స్మేర శోణాధరే, చారువీణాధరే, పక్వబింబాధరే, సులలిత నవయౌవనారంభ చంద్రో దయోద్వేల లావణ్య

దుగ్ధార్ణవావిర్భవ త్కంబుబిబ్బోక హృత్కంధరే, సత్కళామందిరే మంథరే బంధురచ్ఛన్న వీరాధిభూషా సముద్యోత మానా నవ ద్యాంగశోభే శుభే, రత్నకేయూర రశ్మిచ్ఛటావల్లవ ప్రోల్లసద్దోర్లతా రాజితే యోగిభిః పూజితే, విశ్వదిఙ్మండలవ్యాప్త మాణిక్య తేజస్ఫురత్కంకణా లంకృతే విభ్రమా లంకృతే సాధుభిస్సత్కృతే, వాసరారంభవేళా సముజ్జృంభ మాణారవింద ప్రతిచ్ఛన్న పాణిద్వయే, సంతతోద్యద్వయే, అద్వయే, దివ్యర త్నోర్మి కాదీధితిస్తోమ సంధ్యాయ మానాంగుళీ పల్లవోద్యన్న ఖేందు ప్రభామండలే ! సన్నుతా ఖండలే చిత్రభామండలే ప్రోల్లసత్కుం డలే ! తారకారాజినీకాశ హారావళీస్మేర చారుస్తనా భోగభారాన మన్మధ్య వల్లీవళిచ్ఛేద వీథీ సముల్లాస సన్దర్శితాకార సౌందర్య రత్నాకరే కింకర శ్రీకరే! హేమకుంభోపమోత్తుంగ వక్షోజభారా వనమ్రే ! త్రిలోకావనమ్రే ! లసద్వృత్త గంభీర నాభీసరిత్తీర శైవాల శంకాకరశ్యామ రోమావళీభూషణే ! మంజు సంభాషణే, చారుశింజత్కటీసూత్ర నిర్భర్త్సితానంగ లీలాధనుశ్శింజి నీడంబరే ! దివ్యరత్నాంబరే పద్మరాగోల్ల సన్మేఖలా భాస్వర శ్రోణి శోభాజితస్వర్ణ భూభృత్తలే ! చంద్రి కాశీతలే, వికసిత నవకింశుకాతామ్ర దివ్యాంశుక చ్ఛన్న చారూరుశోభాపరాభూత

సిందూర శోణాయమానేంద్ర మాతంగ హస్తార్గళే ! వైభవానర్గళే ! శ్యామలే, కోమల స్నిగ్ధనీలప్రభాపుంజ సంజాత దూర్వాంకురా శంక! సారంగ సంయోగరింఖ న్నఖేందూజ్వలే ! ప్రోజ్జ్వలే ! నిర్మలే దేవదేవేశ దైత్యేశ యక్షేశ భూతేశ వాగీశ కోణేశవాయ్వగ్ని కోటీర మాణిక్య సంఘృష్ణ బాలా తపోద్దామ లాక్షారసారుణ్య తారుణ్య లక్ష్మీ గృహీతాంఘ్రి పద్మద్వయే అద్వయే! సురుచిర నవరత్న పీఠస్థితే! సుస్థితే శంఖపద్మ ద్వయోపాశ్రితే! ఆశ్రితే దేవిదుర్గా వటక్షేత్రపాలైర్యుతే! మత్తమాతంగ కన్యాసమూహాన్వితే భైరవైరష్ట భిర్వేష్టితే, దేవివామాదిభి శ్శక్తిభిః స్సంశ్రితే, దేవి లక్ష్మ్యాది శక్త్యష్టకైః సేవతే, భైరవీసంవృతే పంచబాణేన రత్యాచ సంభావితే! ప్రీతశక్త్యా వసంతేన చానందితే భక్తిభాజాం పరంశ్రేయసే కల్పసే యోగినాం మానసే ధ్యాయసే ఛందసా మోజసే భ్రాజసేగీత విద్యానుయోగా వితృప్తేన కృష్ణేన సంపూజ్యసే, యక్షగంధర్వ సిద్ధాంగనామండలై ర్మండితే సర్వ సౌభాగ్య వాంఛావతీ భిర్వధూభి స్సురాణాం సమారాధ్యసే సర్వవిద్యా విశేషాన్వితం చాటుగాథా సముచ్చారణా కంఠముల్లోల సద్వర్ణ రేఖాన్వితం కోమలం శామలోదార వక్షద్వయంతుండ శోభాతి దూరీభ వత్కింశుకా భంశుకం లాలయంతీవ సంక్రీడసే,

పాణి పద్మద్వయే నాదరేణాక్ష మాలాగుణం స్ఫాటికం జ్ఞాన సారాత్మకం పుస్తకం బిభ్రతీయేన సంచింత్యసే తన్యవక్రాంత రాద్గద్య పద్యాత్మికా భారతీ నిస్సరే. ద్యేనవాత్వం సనాథా కృతిర్భావ్యసే, సోఽపి లక్ష్మీ సహస్రై, పరిక్రీడతే కిం న సిద్ధ్యేద్వపు శ్శ్యామలం చారుచంద్రావ చూడాన్వితం ధ్యాయతస్తస్య లీలాసరో వారిధస్తస్య కేళీవనం, నందనం, తస్యభద్రాసనం భూతలం తస్యగీర్దేవతా కింకరీ! తస్య వాచాకరీ శ్రీస్స్వయం సర్వ యంత్రాత్మికే! సరమంత్రాత్మికే! సర్వముద్రాత్మికే! సర్వ శక్త్యాత్మికే! సర్వవర్ణాత్మికే! సర్వరూపే! జగన్మాతృకే! పాహిమాం పాహిమాం పాహిమాం దేవితుభ్యం నమోదేవితుభ్యం నమః ॥

# ధనిష్ఠ ఇతర ప్రచురణలు

| | | |
|---|---|---|
| 1. | వినాయక వ్రతకల్పము | 25–00 |
| 2. | పురాణపురుషుని పూజా విధానము | 10–00 |
| 3. | శరన్నవరాత్ర పూజా విధానము | 30–00 |
| 4. | శ్రీ దత్తాత్రేయ పూజా విధానము | 10–00 |
| 5. | శ్రీ హనుమాన్ చాలీసా | 15–00 |
| 6. | శ్రీ మహాలక్ష్మి పూజా విధానము | 12–00 |
| 7. | శ్రీ రామ పూజా విధానము | 10–00 |
| 8. | శ్రీ శివ హృదయము | 5–00 |
| 9. | శ్రీ శివ పూజా విధానము | 15–00 |
| 10. | శ్రీ సూర్య పూజా విధానము | 7–00 |
| 11. | శ్రీ వేంకటేశ్వర పూజా విధానము | 8–00 |
| 12. | శ్రీ విష్ణు సహస్రనామము స్తోత్రము | 12–00 |
| 13. | శ్రీ సుబ్రహ్మణ్య పూజా విధానము | 10–00 |
| 14. | శ్రీ సౌకుమార్య శతకము | 10–00 |
| 15. | శ్రీ లలితా సహస్రనామ స్తోత్రమ్ | 10–00 |

ఉ. క్షోణితలంబునన్ నుదురు సోఁకగ మ్రొక్కి నుతింతు సైకత
శ్రోణికిఁ జంచరీక చయసుందరవేణికి రక్షితామర
శ్రేణికిఁ దోయజాతభవచిత్తవశీకరణైకవాణికిన్
వాణికి నక్షదామశుకవారిజపుస్తకరమ్యపాణికిన్.

ఉ. శారద నీర దేందుఘనసార పటీర మరాళ మల్లికా
హార తుషార ఫేనరజతాచలకాశ ఫణీశ కుంద మం
దార సుధాపయోధి సితతామర సామర వాహినీ శుభా
కారత నొప్పు నిన్ను మదిఁ గానఁగ నెన్నఁడు గల్గు భారతీ!

శా. తల్లీ నిన్నుఁదలంచి పుస్తకము చేతం బూనితిన్ నీవు నా
యుల్లం బందున నిల్చి జృంభణముగా నుక్తుల్ సుశబ్దంబు శో
భిల్లం బల్కుము నాదువాక్కునను సంప్రీతిన్ జగన్మోహినీ
ఫుల్లాబ్జాక్షి సరస్వతీ భగవతీ పూర్ణేందు బింబాననా.